క్లుప్తంగా

ముమ్మరంగా వాహన తనిఖీలు

రేగిడి: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నగదు, మద్యం తరలింపుపై పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారు. మండలంలోని ఉంగరాడ వద్ద ఆదివారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ మార్గంలో వచ్చిపోయే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించి అక్రమంగా మద్యం, నగదు తరలిస్తే వాటిని సీజ్ చేస్తామని ఎస్‌ఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. రూ.50 వేలు దాటి నగదు తరలిస్తే తప్పనిసరిగా వాటికి సంబంధించిన ఆధారాలను వెంట ఉంచుకోవాలని సూచించారు.

పరామర్శ

రేగిడి: మండలంలోని పనసలవలస గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఇజ్జాడ వెంకునాయుడును ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ ఆదివారం పరామర్శించారు. వెంకునాయుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పార్టీకి సేవలందించాలని ఆకాంక్షించారు. వైస్ ఎంపీపీలు టంకాల అచ్చెన్నాయుడు, వావిలపల్లి జగన్మోహనరావు, పాలవలస ధవళేశ్వరరావు, లావేటి రాజగోపాలనాయుడు, గెడ్డాపు అప్పలనాయుడు, కడగల నాగరాజు తదితరులు ఉన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

రాజాం సిటీ: స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను ఫైర్ ఎస్సై టీపీఎస్ఎస్ జనార్దనరావు ఆదివారం ప్రారంభించారు. ఈ నెల 14 నుంచి 20 వరకు వారం రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. అంతకుముందు 1944లో జరిగిన ప్రమాద ఘటనలో మృతిచెందిన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ఓ వై.గోవిందరావు, విశ్రాంత ఫైర్ ఎస్సై ఎం.కృష్ణమూర్తి రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందాం..

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్



కొత్తవలసలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ తలే రాజేష్

రాజాం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ ఓటర్లను కోరారు. రాజాం మున్సిపాలిటీ పరిధిలో కొత్తవలస గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని వివరించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. వైఎస్సార్‌సీపీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, ఏ గ్రామం వెళ్లినా ప్రజలు పార్టీని ఆదరిస్తున్నారన్నారు. 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు 600 హామీలు ఇచ్చారని, ఒక్కటి కూడా నెరవేర్చలేదని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు రావడంతో టీడీపీ నేతలు అవే బూటకపు హామీలతో గ్రామాల్లోకి వస్తారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని హితవుపలికారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావాలంటే త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాజాం పట్టణ అధ్యక్షుడు పాలవలస శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ పాలవలస గోపి, పార్టీ నేతలు బట్న హరి, ఉంగటి గోవింద, బట్న రమణ, గుండ అసిరినాయుడు, శాసపు వేణుగోపాలనాయుడు, దూబ గోపాలం, పాలవలస శ్యామ్, ముద్దన సత్యారావు, జేసీబీ శ్రీను, వెంపల లక్ష్మణరావు, కోలా రమ్య, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్



సంతకవిటి: సంతకవిటిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు



బొబ్బిలి: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు



రాజాం సిటీ: బొద్దాంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సమతా సైనిక్‌దళ్ సభ్యులు

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన నాయకులు, అధికారులు, పలు సంఘాల నేతలంతా అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతర ఆయన సేవలను కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ ఎంతగానో పాటుపడ్డారని, ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారా అట్టడుగు వర్గాలకు అన్నిరంగాల్లో అవకాశాలు కల్పించి, సమసమాజ స్థాపనకు కృషి చేశారన్నారు. ఆయన చూపిన సన్మార్గంలో యువత నడవాలని ఆకాంక్షించారు.

–సాక్షి నెట్‌వర్క్.



వంగర: లక్ష్మీపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎస్సై వై.వి.జనార్దన్, దళిత సంఘాల నాయకులు



మెంటాడ: మీసాలపేటలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, నివాళులర్పించిన చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర



రాజాం: కంచరాంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో యువత



రేగిడి: కొర్లవలసలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పిస్తున్న గ్రామస్తులు



రాజాం సిటీ: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్



రామభద్రపురం పోలీస్‌స్టేషన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్‌ఐ జ్ఞానప్రసాద్, సిబ్బంది



తెర్లాం: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న సర్పంచ్ రూప, ఎంపీటీసీ ఆనందరావు



తెర్లాం: కూనాయవలసలో అంబేడ్కర్ జయంతిలో సర్పంచ్ విజయబాబు, మాజీ ఎంపీపీ సింహాచలం



బాడంగి: పూడివలసలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



రేగిడి: బూరాడలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో డీవీఎంసీ సభ్యులు జయరాం, తదితరులు



వంగర: వంగరలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీఎం జగన్ త్వరగా కోలుకోవాలని పూజలు



రామాలయంలో పూజలు చేస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు, జెడ్పీటీసీ సరస్వతి తదితరులు



ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు, తదితరులు

రామభద్రపురం: విజయవాడలో ఆగంతకుల దాడిలో గాయపడిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని మండల కేంద్రంలోని రామాలయంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతి, పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మంనాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, మండల యూత్ అధ్యక్షుడు పత్తిగుళ్ల ఏక్‌నాథ్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. దేవుడు ఆయనకు నిండు ఆరోగ్యం ప్రసాదించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో మండల మహిళా నాయకురాలు అప్పికొండ నిర్మల, వైస్ ఎంపీపీ ప్రతినిధి పెంకి శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ కిర్ల చంద్రశేఖర్, కొట్టక్కి సర్పంచ్ అనురాధ, పార్టీ మండల ఉపాధ్యక్షుడు డర్రు పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: సీఎం జగన్ త్వరగా కోలుకోవాలని కోరుతూ స్థానిక టీఆర్ కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయంలో వైఎస్సార్ సీపీ నేతలు, మహిళలు ఆదివారం పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీవేణుగోపాలనాయుడు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సుపరిపాలన



రేగిడి: వండానపేటలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వంగర: అరసాడలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, తదితరులు

రేగిడి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని, ప్రజలకు సంక్షేమం అందుతుందని వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వావిలపల్లి జగన్మోహనరావు, జేసీఎస్ కన్వీనర్ కింజరాపు సురేష్ అన్నారు. మండలంలోని వండానపేట, కొండమామిడివలస గ్రామాల్లో ఆదివారం ఇంటింట ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి ఆయన ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని కోరారు.

అరసాడలో..

వంగర: మండలంలోని అరసాడ గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో ఓటర్లంతా ఫ్యాను గుర్తుకు ఓటుయాలని కోరారు.

రాజాం సిటీ: పట్టణంలోని పొనుగుటివలసలో వైఎస్సార్‌సీపీ నాయకులు శాసపు వేణుగోపాలనాయుడు, రెడ్డి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భావితరాల భవిష్యత్ కోసం మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని, రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తలే రాజేష్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

వలంటీర్ల రాజీనామా

తెర్లాం: మండలంలోని కుసుమూరు గ్రామ సచివాలయానికి చెందిన వలంటీర్లంతా ఆదివారం రాజీనామా చేశారు. సీఎం జగనన్న చలువతో సొంత గ్రామాల్లో ప్రజలకు సేవ చేసే అవకాశం కలిగిందని, ఆయనకు తామంతా ఎంతగానో రుణపడి ఉంటామన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు తామంతా స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు, కుసుమూరు సర్పంచ్ తెంటు సత్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

బొబ్బిలి: పట్టణ పరిధిలోని సాయినగర్ పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న ఐదురుగు వ్యక్తులను పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. అనంతరం వారి నుంచి రూ.32,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ చదలవాడ సత్యనారాయణ తెలిపారు.

మేమంతా వైఎస్సార్‌సీపీ వెంటే..



వైఎస్సార్‌సీపీ కండువాలతో వన్నలి యువకులు

రేగిడి: తామంతా జగనన్న సైనికులమని, ఎల్లప్పుడూ వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతామని రేగిడి మండలం వన్నలి గ్రామానికి చెందిన యువకులు బోనెల ప్రేమ్‌కుమార్, బి.సుధీర్, తోలాపి రాము, ఎం.భానుప్రకాష్, ఎన్.మణికంఠ, సారోతు గణపతిరావు, నగరపు విశ్వనాథం, నగరపు రాము, సారోతు వెంకన్న స్పష్టం చేశారు. ఆదివారం వన్నలిలో విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 13న కొందరు వ్యక్తులు వచ్చి తమను రాజాం రావాలని కోరారని, తీరా అక్కడకు వెళ్తే బలవంతంగా తమకు టీడీపీ కండువాలు వేసి పార్టీలో చేరినట్లు ప్రచారం చేశారని అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే మాకు మంచి జరిగింది. మా గ్రామం అభివృద్ధి చెందింది. మేమంతా వైఎస్సార్‌సీపీతోనే ఉంటామని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషిచేస్తామన్నారు. ఈ సందర్భంగా వారికి స్థానిక సర్పంచ్ గార రమణ, సోమరాజుపేట సర్పంచ్ సవలాపురపు రమేష్‌నాయుడు వైఎస్సార్‌సీపీ కండువాలు వేశారు.

సీఎం జగన్‌పై దాడి కూటమి కుట్రే

- మీడియా సమావేశంలో టీడీపీ కూటమిపై ఎమ్మెల్యే శంబంగి మండిపాటు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి



బొబ్బిలి: నిరసన తెలుపుతున్న వైఎస్సార్ సీపీ మహిళా నాయకులు

బొబ్బిలి: విజయవాడలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన రాళ్లదాడి కుట్ర టీడీపీ కూటమి పనేనని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ఆరోపించారు. ఇదే విషయమై స్థానిక పట్టణంలోని నాయుడుకాలనీలో కొప్పులవెలమ సంఘ నాయకుడు బలగ సాయికృష్ణ ఇంట్లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం జగన్‌పై దాడిని ప్రతిపక్షాలు భద్రతా వైఫల్యంగా పేర్కొనడం సరికాదన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన నాటి నుంచి తనదైన మార్క్ పాలనతో రాష్ట్ర ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఏకైక నాయకుడిగా ఆయన పేరొందారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి, సీఎం జగన్‌కు దక్కుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే, ఓటమి భయంతోనే ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నాయని ధ్వజమెత్తారు. స్వార్థ రాజకీయాల కోసం ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం ఆపలేరన్నారు. దేవుడి ఆశీస్సులు, ప్రజల అండదండలు ఉన్నంతవరకు సీఎం జగనే మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. ఎన్నికల వేళ బొబ్బిలి నియోజకవర్గంలో రాజులు చెప్పే మాయ మాటలు, మోసపూరిత హామీలను ప్రజలెవరూ నమ్మడం లేదన్నారు. ఎన్నికల ప్రచారంలో తనకు దక్కుతున్న ఆదరణ చూస్తే నియోజకవర్గంలో తన గెలుపు ఖాయమనిపిస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు చోడిగంజి రమేష్‌నాయుడు, జేసీఎస్ జిల్లా, పట్టణ ఇన్‌చార్జ్‌లు శంబంగి శ్రీకాంత్, రేజేటి ఈశ్వరరావు(విసు) తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ వైఎస్సార్ సీపీ మహిళా నేతలు స్థానిక పట్టణంలోని 30వ వార్డులో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఎంపీపీ శంబంగి లక్ష్మీవేణుగోపాలనాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ తూముల అచ్యుతవల్లి మాట్లాడుతూ జగనన్నకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే టీడీపీ కూటమి కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఎవరెన్ని కుతంత్రాలు చేసినా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆపలేరన్నారు.

నేడు బాడంగిలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

బాడంగి: మండలంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ వర్గాలు ఓ ప్రకటనలో ఆదివారం వెల్లడించాయి. సాయంత్రం 4 గంటలకు రేజేరులో, 5 గంటలకు పినపెంకిలో, 6 గంటలకు ఆనవరంలో, 7 గంటలకు జేకేఆర్‌పురంలో, 8 గంటలకు పి.వెంకయ్యపేటలో కొనసాగుతుందన్నారు. మండలానికి చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులంతా హాజరుకావాలని కోరారు. ఈ నెల 17వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు వైఎస్సార్‌సీపీ, ఎమ్మెల్యే శంబంగి గెలుపే లక్ష్యంగా రెండు బృందాలుగా ఏర్పడి మరీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని మండల జేసీఎస్ కన్వీనర్ మరిపి శంకరరావు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



వంగర: పార్టీలో చేరిన వారితో వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీరాంమూర్తి



సంతకవిటి: పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్మోహనరావు



పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

వంగర: మండలంలోని బంగారువలస గ్రామంలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 12 కుటుంబాలు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. కొప్పరవలస వైఎస్సార్‌సీపీ నేత సాదెం శ్రీరాంమూర్తి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వెలగాడ పోలిరాజు, మల్లాన ఆనంద్, మల్లాన నిరంజన్, మిర్యాల అనీల్, వెలగాడ కృపారావు, మరికొంత మంది కార్యకర్తలు ఉన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనను మెచ్చి తామంతా పార్టీలో చేరినట్లు చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముంజి మురళీ, వెలగాడ కన్నారావు, తదితరులున్నారు.

- సంతకవిటి: మండలంలోని కొండగూడేం పంచాయతీకి చెందిన గులివిందల లక్ష్మునాయుడు, కొంచాడ తవిటినాయుడు, పున్నాన కన్నంనాయుడు, వాండ్రాసి సతీష్, వాండ్రాసి అనంతరావు, మల్లేష్, తదితర 10 కుటుంబాలకు చెందిన వారంతా టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. హొంజరాంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు సమక్షంలో వారంతా పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం నచ్చి తామంతా వైఎస్సార్‌సీపీలో చేరినట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి అధికారంలోకి తీసుకొచ్చేందుకు తమవంతు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో కొండగూడేం సర్పంచ్ కెంబూరు వెంకటప్పలనాయుడు, కెంబూరు సిమ్మినాయుడు, గిరడ గౌరినాయుడు, చౌదరి సత్యనారాయణ, వావిలపల్లి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక

రామభద్రపురం: మండలంలోని సోంపురం గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారు టీడీపీని వీడి, వైఎస్సార్ సీపీలో ఆదివారం చేరారు. వారందరికీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రాజాన రామ్మూర్తి, రాజాన అప్పలనాయుడు, చందనపల్లి గణేష్, చందనపల్లి గోపి, తెర్లి అప్పారావు, రాజాన ప్రసాద్ తదితర కుటుంబాలు ఉన్నాయి. ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ జగనన్న అందించిన సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై, పార్టీలో చేరామన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ సీఎం జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రి ని చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, నియోజకవర్గ జేసీఎస్ ఇన్‌చార్జ్ శంబంగి వేణుగోపాలనాయుడు, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు చొక్కాపు వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే మరింత మంచి పాలన

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



రామభద్రపురం: ఇట్లామామిడిపల్లిలో ఎన్నికల ప్రచారంలో ఓటు వేయమని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



రామభద్రపురం: ఇంటింటికీ వెళ్లి, ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు, జెడ్పీటీసీ సరస్వతి



బాడంగి: ముగడలో ఎన్నికల ప్రచారంలో జిల్లా జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

రామభద్రపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో మరింత మంచి పాలన సాధ్యమని, రానున్న ఎన్నికల్లోనూ మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, వైఎస్సార్ సీపీని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఇట్లామామిడిపల్లి, సోంపురం, నాయుడువలస, కొండపాలవలస గ్రామాల్లో ఆదివారం పర్యటించిన ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును వివరించారు. రాష్ట్రంలో సంక్షేమపాలన కావాలంటే మనమంతా మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఎన్నికల వేళ టీడీపీ కూటమి నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని హితవుపలికారు. మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, ఎంపీగా మళ్లీ పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అడుగడుగునా దక్కుతున్న ప్రజాదరణ చూసి, ఓటమి భయంతోనే టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు అండ్ కో జగనన్నపై దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం ఆపలేరన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మంనాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, సర్పంచ్‌లు లెంక పైడిరాజు, నడిమింటి లక్ష్మి పాల్గొన్నారు.

బొబ్బిలి: పట్టణ పరిధిలోని నాయుడు కాలనీలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యేను కాలనీ వాసులు సాదరంగా ఆహ్వానించి, ఆయనపై, సీఎం జగనన్నపై తమకున్న అభిమానం చాటుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఈ ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించారు. రానున్న ఎన్నికల్లోనూ మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఓటేసి, వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. అంతకుముందు కొప్పుల వెలమ కల్యాణ మండపంను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ చంద్రపూడి రమేష్, జేసీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ శంబంగి శ్రీకాంత్, మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, వైస్ చైర్మన్లు చెలికాని మురళీకృష్ణ, రమాదేవి, పట్టణ అధ్యక్షుడు చోడిగంజి రమేష్‌నాయుడు, జేసీఎస్ పట్టణ ఇన్‌చార్జ్ రేజేటి ఈశ్వరరావు(విసు) తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి..

రామభద్రపురం: రానున్న ఎన్నికల్లోనూ మన పార్టీ(వైఎస్సార్ సీపీ) ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న శంబంగి వెంకట చినఅప్పలనాయుడును, ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, సీఎం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఇట్లామామిడిపల్లిలో ఆదివారం పర్యటించిన వారు ఇంటింటికీ వెళ్లి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించారు. రానున్న ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మంనాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, సర్పంచ్ లెంక పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

బాడంగి: మండలంలోని ముగడ గ్రామంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు కుమారుడు, జిల్లా జేసీఎస్ కన్వీనర్ శంబంగి శ్రీకాంత్ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో, నియోజకవర్గంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి వివరించి, మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఓటేసి, వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పెద్దింటి రామారావు, ఎంపీపీ భోగి గౌరి, పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మినాయుని వెంకటనాయుడు పాల్గొన్నారు.